
## నిరుద్యోగ నిరసన ర్యాలీ విజయవంతం చేయండి

మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు


4 లో

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
ఆదివారం 23, ఏప్రిల్, 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# సీఎం కేసీఆర్ తో ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి పువ్వాడ

**హైదరాబాద్ బ్యూరో, కేవలం న్యూస్**
ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో ముస్లిం సహోదరులు పవిత్ర మాసంగా జరుపుకునే రంజాన్ నెల చివరి రోజు 'ఈద్ ఉల్ ఫితర్' పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా వున్న ముస్లింలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ ఆహ్వానం మేరకు వారి నివాసంలో శనివారం నాడు సిఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో పాల్గొన్నారు. శనివారం మధ్యాహ్నం తమ నివాసానికి చేరుకున్న సిఎం కేసీఆర్ కు మహమూద్ అలీ వారి కుటుంబ సభ్యులు, సిఎంని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతంపలికారు. ఈ సందర్భంగా హెూం మంత్రి కుటుంబ సభ్యులకు సిఎం కేసీఆర్ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు.


2 లో



2 లో

# కార్పొరేట్, మతతత్వ ఎజెండా.. దేశానికే ప్రమాదం

- అదానీ అక్రమాలపై సమాధానం ఇవ్వడంలో మోడీ విఫలం
- ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్న పాలకులు
- కేంద్ర విధానాలపై ప్రజలను సమీకరించి పోరాడాలి
- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 22, కెరటం న్యూస్**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. ఎలాంటి చర్చ లేకుండానే పార్లమెంట్ ఆమోదించిందని అన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చలేదని, నిరుద్యోగం తీవ్రంగా వున్నా, తగ్గించే చర్యలు చేపట్టలేదని విమర్శించారు. అదానీ అక్రమాలపై హిండెన్‌బర్గ్ నివేదిక యిచ్చినా, దానిపై పార్లమెంట్‌లో చర్చ జరగలేదన్నారు. ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు అదానీ-ప్రధాని మధ్య సంబంధంపై సమాధానం యివ్వడంలో


2 లో

# మోడీ.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ?

- కేసీఆర్.. ఇంటికో ఉద్యోగం ఎక్కడ?.
- నియామకాలు కోరుతూ 24న ఖమ్మంలో కాంగ్రెస్ నిరుద్యోగ నిరసన దీక్ష
- కాంగ్రెస్ తోనే ఉద్యోగాలు ఉపాధి
- ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

# కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదం

మోడీ విఫలమయ్యారని చెప్పారు. ఇటీవల యు.పి.లో పోలీసుల ముందే ఓ వ్యక్తిని హత్య చేశారని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజాస్వామిక హక్కులు కాలరాయబడుతున్నాయని, పోలీసుల రాజ్యం నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రజాస్వామిక పాలన సాగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాల నుంచి గాంధీ, అబ్దుల్ కలామ్ ఆజాద్, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తొలగిస్తున్నారని అన్నారు. వారిని బిజెపి గౌరవించడం లేదన్నారు. లౌకికకతత్వంపై దాడి చేస్తుందని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని చెప్పారు. కేరళలో ప్రజలకు నాణ్యమైన విద్య అందించే విధానం అమల్లో ఉందన్నారు. డిజిటల్ విద్య పేదలకు అందుతుందని వివరించారు. విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేరళ అసెంబ్లీ బిల్లులను పంపినా, గవర్నర్ వాటిని ఆమోదించడం లేదన్నారు. తెలంగాణ, తమిళనాడులలోనూ యిదే పరిస్థితి ఉందని చెప్పారు. బిజెపిని వ్యతిరేకిస్తున్న బి.ఆర్.ఎస్.తో రాజకీయంగా స్నేహంగా ఉంటామని తమ్మినేని చెప్పారు. అదే సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. బి.ఆర్.ఎస్. తప్పులను విమర్శిస్తాం, ఒప్పులను సమర్థిస్తామని అన్నారు. రాష్ట్రంలో బిజెపి బలపడాలని చూస్తోందని చెప్పారు. ఇతర పార్టీల వారిని ప్రలోభాలకు గురిచేసి, బెదిరించి చేర్చుకోవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. ఢల్లీలో కేజ్రీవాల్, మనీష్ సిసోడియాపై సిబిఐ దాడులు, ఇక్కడ కవిత ఇ.డి. విచారణ అందులో భాగమని చెప్పారు. బిజెపిని అడ్డుకోవడమే తమ లక్ష్యమన్నారు. మునుగోడు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.తో కల్సి పనిచేశామని అన్నారు. ఆ తర్వాత తమతో కల్సి పనిచేస్తామంటూ కె.సి.ఆర్.ప్రకటించారంటూ గుర్తు చేశారు. బిజెపి వ్యతిరేక పోరాటాన్ని బలపర్చాలని, అందుకే బి.ఆర్.ఎస్.తో సానుకూలంగా ఉన్నామని చెప్పారు. భవిష్యత్‌లో సీట్ల పొత్తు ఉండే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో 50 వేల మంది గుడిసెలు వేసుకున్నారని అన్నారు. కోరుట్ల, పెద్దపల్లి, హన్మకొండ, వరంగల్, భూపాలపల్లి ప్రాంతాల్లో గుడిసెవాసులపై పోలీసులు దాడులు చేస్తున్నారని చెప్పారు. గుడిసెలు వేసే ఉద్యమం ఉధృతం చేస్తామని, ప్రభుత్వ భూములను ఆక్రమిస్తామని అన్నారు. అన్ని జిల్లాల్లో వచ్చే నెలలో సిపిఎం నాయకుల పర్యటనలు వుంటాయని, అవసరమైతే పొలిట్‌బ్యూరో సభ్యులు కూడా పాల్గొంటారని వివరించారు. గుడిసెలకు పట్టాలివ్వాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు. కానీ ప్రభుత్వం నిర్బంధం మోపుతుందని విమర్శించారు. 58 జి.ఓ. ప్రకారం పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, బండి రమేష్, సిహెచ్.కోటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, వై.విక్రం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కనీస వేతనాలకై ఉద్యమించండి

### 138 మేడే స్పూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదాం

### ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య

**ఖమ్మం టౌన్ కెరటం న్యూస్**

స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేకమంది కార్మికుల రక్తతర్పణ ద్వారా కార్మికుల హక్కుల సాధించుకున్న రోజు మేడే కార్మికుల కనీస వేతనాలను అమలు చేయాలని కార్మికులకు పనిగంటలను కుదించడానికి వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం ఉద్యమించాలని కార్యవర్గానికి వారు పిలుపునివ్వడం జరిగింది

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు వెంటనే నిలిపివేయాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో మేడే కార్మికుల స్పూర్తితో కార్మికుల విశాలమైన ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునించడం జరిగింది. ఖమ్మం నగరంలో 20 సెంటర్లు మేడే జెండాలు ఎగరవేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ సమావేశంలో ఐఎఫ్టియు



ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాసు నాయకులు బొమ్మకంటి రమేష్ పార్థు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ.. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలెక్కడ?

### కేసీఆర్.. ఇంటికో ఉద్యోగం ఎక్కడ?.

### నియామకాలు కోరుతూ 24న ఖమ్మంలో కాంగ్రెస్ నిరుద్యోగ నిరసన దీక్ష

### కాంగ్రెస్ తోనే ఉద్యోగాలు ఉపాధి

### ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్

**ఖమ్మం, ఏప్రిల్ 22, కెరటం న్యూస్**

దేశం 10 ఏళ్లుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నిరుద్యోగం. కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ రాష్ట్రంలో టీఆర్ఎస్ కేసీఆర్ అధికారంలోకి వచ్చాక నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయి. 2014 ఎన్నికల సమయంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని మోడీ.. ఇంటికో ఉద్యోగం ఇస్తామని కేసీఆర్ ప్రజల్ని భ్రమల్లోకి నెట్టారు. బీజేపీ టీఆర్ఎస్ ప్రభుత్వాలు వచ్చాక కొత్త ఉద్యోగ, ఉపాధి కల్పన దేవుడెరుగు.. ఉన్న ఉద్యోగాలు, ఉపాధి మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయి. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా దేశంలోనూ రాష్ట్రంలోనూ కొత్తగా స్థాపించిన పరిశ్రమలు, ఉత్పాదక రంగ సంస్థలు ఏమీలేవు. ఇవి లేకపోగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పారిశ్రామి, ఉత్పాదక, ఉత్పత్తి రంగాలను, వ్యవస్థలను ఏర్పాటు చేసింది. దేశానికి ఆర్థికంగా ఊతమిచ్చే సేవారంగాన్ని అత్యంత శక్తివంతంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు తీర్చిదిద్దాయి. అన్నివర్గాల ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించేలా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. ఈ రెండు ప్రభుత్వాలు వచ్చాక వ్యవస్థలను విధ్వంసం చేయడంతో పాటు ప్రైవేటీకరణ పేరుతో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కుట్ర పూరితంగా ఎత్తేస్తున్నాయి. ఉద్యోగాలు లేకుండా చేయడంతో పాటు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వర్తించే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను తీసేసి.. ఆర్థికంగా, సామాజికంగా అణగదొక్కేందుకు చేస్తున్న కుట్రను అమలు చేస్తున్నాయి. బీజేపీ కేసీఆర్ లు అనుసరిస్తున్న విధ్వంస విధానాల వల్ల ఇప్పుడిప్పుడే ఆర్థికంగా సామాజికంగా ఎదుగుతున్న అట్టడుగ వర్గాలన్నీ మళ్లీ పూర్తిగా 50 ఏళ్లకిందటి పరిస్థితుల్లోకి జారుకుంటున్నాయి. దేశాభివృద్ధి ఊతమివ్వడంతో పాటు అన్ని వర్గాల ప్రజల్ని ముందుకు నడిపించాల్సిన ప్రభుత్వాలు.. కొన్ని వర్గాలకు మాత్రమే దగ్గరతీస్తూ.. మిగిలి జాతుల్ని అణగదొక్కేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నిరుద్యోగుల కోసం, వెనకుబడ్డ సామాజిక వర్గాల రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను కచ్చితంగా అమలు చేసేలా నిరుద్యోగ గర్జన నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేలా ఉద్యమిస్తోంది. నాడు 120 కోట్ల జనాభా ఉన్న సమయంలోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు.. స్వయం ఉపాధి మార్గాలను కూడా ఏర్పాటు చేసి ఆర్థిక సాధికారతకు బాటలు చేసింది కాంగ్రెస్.నిరుద్యోగుల కోసం ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీ నగారా మోగిస్తోంది. ఈ నెల 24న నిరుద్యోగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది. ఈ సభలో నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధి కోల్పోయిన యువత, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ తరఫున పిలుపునిస్తున్నాం. మళ్లీ 2023-24లో అధికారంలోకి వస్తే.. యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు.. నిరుద్యోగ భృతిని ఏర్పాటు చేసి ఆదుకుంటాం. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నియామకాలు చేపడతాం.. కాంగ్రెస్ చెప్పిందంటే.. చేస్తుందంతే.. ఇది మాట కాదు.. గతం చెప్పే సత్యం. కావున పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారు ఖమ్మంలో చేయబోవు నిరుద్యోగ నిరసన దీక్ష ఖమ్మం నగరంలోని %××% టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఎల్లందు క్రాస్ రోడ్ నందు పాదయాత్ర మొదలై పాత బస్టాండ్ ముందు ర్యాలీ కలదు కావున ఇట్టి పాదయాత్రలో వేలాదిగా తరలి నిరుద్యోగ యువతకు ఆసరాగా నిలబడాలని పత్రికల ద్వారా కోరారు.

# సీఎం కేసీఆర్‌తో ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి పువ్వాడ

సాంప్రదాయపద్ధతిలో వారు ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని తన వెంట వచ్చిన మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితర ప్రజాప్రతినిధుల బృందంతో కలిసి సిఎం కేసీఆర్ స్వీకరించారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో ఆచరించే పవిత్ర ఉపవాస దీక్షలు, జరిపే దైవ ప్రార్థనలు, ఈసందర్భంగా పెంపొందే క్షమాగుణం, కరుణ ప్రేమ తదితర ఆధ్యాత్మిక భావనల గురించిన అంశాలపై రంజాన్ పండుగ ప్రాశస్త్యం గురించి సిఎం స్మరించుకున్నారు. ఇవే అంశాలపై తన వెంట వచ్చిన మంత్రులు ప్రజాప్రతినిధులు ముస్లిం పెద్దల తో సిఎం కాసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా తనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియచేయా డానికి వచ్చిన పలువురు మత పెద్దలు, సామాన్యులను పేరు పేరునా పలకరించి, అలాయ్ బలాయ్ తీసుకుని వారికి సిఎం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఉద్యమకాలం నుంచీ నేటి వరకు తనతో కొనసాగుతున్న సీనియర్ కార్యకర్త సత్తార్ గుల్షనీ ని పేరు పెట్టి పిలిచి దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీలు కె.కేశవరావు, జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, మధుసూదనాచారి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ విజయలక్ష్మి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, పలు కార్పోరేషన్ల చైర్మన్లు మసీఉల్లాఖాన్, సలీం, రవీందర్ సింగ్, మేడె రాజీవ్ సాగర్, సీనియర్ నేతలు మొయిత్ ఖాన్, రాయిడన్ రోచ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం హెూం మంత్రి దంపతులు కుమారుడు అజమ్ అలీ, కూతుర్లు కోడలు తదితర కుటుంబ సభ్యులు తమ ఆతిథ్యం స్వీకరించిన ందుకు సిఎంకి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా సిఎం కేసీఆర్ కు హెూం మంత్రి జ్ఞాపికను బహుకరించారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక సొసైటీలు ఆదివాసి లావా లేక గిరిజనేతరులివా

### అధికారులను ప్రశ్నించిన ఆదివాసి సంక్షేమ పరిషత్

**కెరటం న్యూస్ ఏప్రిల్ 21 దుమ్ముగూడెం :**



ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గం లో ఇసుక సొసైటీలు ఆదివాసి గిరిజనులివా లేక గిరిజనే తరులివా ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పాలని ఆది వాసీ సంక్షేమ పరిషత్ సోంది మల్లు దొర అధికారులను ప్రశ్నించారు ఆ సంఘం సమావేశం శుక్రవారం సీతానగారం కారం నవీన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో మల్లుదొర పాల్గొని ప్రసంగిస్తూ గురువారం తూరుబాకలో జరిగిన పీసా గ్రామ సభలో ఇసుక సొసైటీ వ్యవహారంలో స్థానిక భద్రాచలం ఎమ్మెల్యే అనుచరులు అయిన గిరిజనునేతర్లు పెత్తనం ఏంటని ఆ విషయంలో వాళ్ళ జోక్యం ఎందుకని అన్నారు పీసా గ్రామ సభలో పూర్తిగా గిరిజనులే పాల్గొనవలసి ఉండగా గిరిజన యాత్రలకు ఆ గ్రామసభలు పని ఏంటని అన్నారు ఆదివాసి ఎమ్మెల్యే అయిన భద్రాచలం ఎమ్మెల్యే కి ప్రభుత్వ అధికారులకు ఆదివాసి నిరుద్యోగులు కనిపించడం లేదా అన్నారు ఇసుక సొసైటీ మీద ఆదివాసి నిరుద్యోగులకు పని కల్పిస్తే ఆదివాసి నిరుద్యోగు లకు పని కల్పించినట్లు అవుతుందని తద్వారా వారి జీవనాధారం కి ఓ మార్గం దొరికినట్లు అవుతుందని తెలిపారు ఇక్కడ పనిచేస్తున్న అధికారులు ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదివాసి నిరుద్యోగులు పక్కదో పట్టిస్తూ వారు వారికి అనుకూలంగా ఉన్న గిరిజనేతలకు ఇసుక సొసైటీలను అప్పజెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు ఆదివాసీలకు చెందాల్సినవి చట్టానికి విరుద్ధంగా అర్హత లేని వారికి కట్టబెడుతున్నారని ఆదివాసి లను చిన్న చూపు చూస్తున్నా రని ఇప్పటికైనా ఆదివాసి గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు తూరి బాకా ఇసుక సొసైటీ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆదివాసి ఇసుక సొసైటీ మీద బాధ్యత తీసుకొని నడిపిస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకొని ఇసుక సొసైటీను వెనక్కి తీసుకొని పూర్తిగా ఆదివాసి నిరుద్యోగులను ఇసుక సొసైటీ కమిటీ సభ్యులుగా నియమించాలని కోరారు ఇసుక సొసైటీలపై గిరిజనేతర్ల పెత్తనం చేస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కోరం మురళి నరేష్ వీరయ్య సమ్మయ్య వెంకటేశ్వర్లు ఆదివాసి నిరుద్యోగులు పాల్గొన్నారు.

# ప్రపంచ విప్లవ మార్గదర్శి లెనిన్

### సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



**ఖమ్మం, ఏప్రిల్ 22, కెరటం న్యూస్**

ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన ప్రతి ప్రజా ఉద్యమంలో, మనిషి తన విముక్తి కోసం సాగించిన ప్రతి విప్లవ పోరాటంలో లెనిన్ మార్గదర్శిగా నిలిచాడని సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లెనిన్ 153వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లెనిన్ తాను జీవించిన 54 సంవత్సరాల కాలంలో నిత్యం పీడిత ప్రజల కోసం ఆలోచించాడని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేందుకు అవసరమైన ఒక నూతన సామాజిక వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేశారని తెలిపారు. అందుకోసం అవసరమైన సైద్ధాంతిక కార్యాచరణను, విప్లవ కార్యాచరణను ఆయన రూపొందించారని అన్నారు. వీటి ఆధారంగా విప్లవాన్ని విజయవంతం చేశారని అన్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన ప్రజా ప్రణాళికలను ఆయన రూపొందించారని తెలిపారు. కేవలం ఒక దేశ విప్లవ కార్యక్రమాన్నే కాక, ప్రపంచంలోని అనేక దేశాల ముఖ్యంగా వలస విముక్తి పోరాటాల కార్యక్రమాలకు లెనిన్ మార్గదర్శిగా నిలిచాడని అన్నారు. లెనిన్ నిర్మించిన తొలి సోషలిస్టు సోవియట్ యూనియన్ దేశం భారతదేశానికి అనేక విధాలుగా సహాయ సహకారాలను అందించిందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ముందుకు వస్తున్న విద్వేష రాజకీయాలను ఎదిరించే పోరాటాలలో లెనిన్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాడని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ లెనిన్‌కు ఘన నివాళి అర్పించింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రం, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, మేరుగు సత్యనారాయణ, బండి పద్మ, దొంగల తిరుపతిరావు, మడుపల్లి గోపాల్‌రావు, కొండబోయిన నాగేశ్వరరావు, పి.ర%ఝ%ఞ్సీ, మాదినేని రమేష్, పి.రమ్య, గుడవర్తి నాగేశ్వరరావు, తాళ్ళపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టెబుల్ టెన్నిస్ పోటీల్లో ఖమ్మంకు పతకాల పంట

**నల్గొండ టౌన్, కెరటం న్యూస్**




నల్గొండలో జరుగుతున్న రాష్ట్రస్థాయి ఓపెన్ టేబుల్ టెన్నిస్ చాంపియన్ ఖమ్మం జిల్లాకి చెందిన 13 సంవత్సరాల బాల బాలికలు ఫైనల్స్‌కు చేరారు. శనివారం జరిగిన సెమీఫైనల్స్ లో 13 సంవత్సరాల బాలల విభాగము నందు పరిటాల జ్వలిత్ సెమి ఫైనల్స్ నందు నల్గొండకు చెందిన హితేష్ మీద మూడు రెండు తేడాతో గెలుపొంది ఫైనల్ చేరుకున్నాడు. బాలికల ఫైనల్స్ కి చేరిన దాంట్లో దుగ్గినేని బ్రాహ్మణి , కే స్పందన ఫైనల్స్‌కు చేరుకున్నారు. 13 సంవత్సరాల బాలికల విభాగంలో రెండు బ్రౌంజు మెడల్స్ ని గద్దల సిరి మామిడి ధరణి కైవసం చేసుకున్నారు. 13 సంవత్సరాల బాలురు విభాగము నందు పిట్టల మోహిత్ బ్రాంజ్ మెడల్ సాధించాడు. సంవత్సరాల బాలికల విభాగము నందు పర్శ వంశిక, పి సౌమ్యశ్రీ, బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ కార్యక్రమం లో టీ టీ కోచ్ సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

# ప్రతిఘటన పోరాటాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగిద్దాం..

**కారేపల్లి, కెరటం న్యూస్**

సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ 54వ ఆవిర్భవ దినోత్సవం మార్క్సిస్టు మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సింగరేణి మండలం కారేపల్లి పేరుపల్లి మాదారం గ్రామాలలో అమరులైన కామ్రేడ్ బిక్కుమయ్య హనుమంతరావు పెద్ద బోయిన వెంకన్న బోళ్ళ లింగన్న సంఘ రాములు గురుస్వామి స్థూపాలపై పార్టీ పుట్టినరోజు సందర్భంగా జెండాలను ఎగురవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న రివిజన్ నిజానికి వ్యతిరేకంగా దున్నేవానికి భూమి కావాలని సమసమాజ స్థాపన ధ్యేయంగా కార్మిక రాజ్య సాధన కోసం పార్టీ ఏర్పడిందని నక్సల్ బరి శ్రీకాకుళం గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకువచ్చి ఆదివాసి గిరిజన గిరిజన నేతర పేద ప్రజలను ఐక్యం చేసి ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 25 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి నిత్యనిర్బంధాలను దాడులను ఎన్కౌంటర్లను ఎదుర్కొని పేద ప్రజలకు భూములను పంచి వాటి హక్కుల సాధనకై నిత్యనిర్బంధాలను ఎదుర్కొని పోరాటాలను కొనసాగిస్తుందని ఈ క్రమంలో దాదాపు 15 వేలమంది వీరులు వీర వనితలు అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగా వన్ ఆఫ్ సెవెంటీ 2006 అటవీ హక్కుల చట్టం పీష చట్టాలను సాధించుకోవడం జరిగిందని అలాంటి చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని దేశంలో ఉన్న పరిశ్రమలను భూములను ఆదాని అంబానీలకు తాకట్టు పెట్టినారని రాష్ట్రంలో హరితహారం పేరుతో పేద ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం భూముల నుండి వెళ్లగొడుతుందని ఈ రెండు ప్రభుత్వాలు కూడా ఒకే తాను గుడ్డలని వీరి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ సందర్భంగా ముందుకు వచ్చి పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి కోయిల శ్రీనివాస్ వై జానకి బి వీరు అలెం గురవయ్య ఆలయం చంద్రయ్య గడ్డం ఎంకన్న ఎర్రయ్య కావేటి నాగేశ్వరరావు శివయ్య నరేష్ సురేషు సతీష్ సంపత్ ఆలం కోటయ్య బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు ఇట్లు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సింగరేణి మండల కార్యదర్శి వై ప్రకాష్ పాల్గొన్నారు.




## పెద్ద నల్లబల్లిలో క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన జడ్పిటిసి తెల్లం సీతమ్మ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 21 దుమ్ముగూడెం :**

దుమ్ముగూడెం మండలం పెదనల్లబల్లి గ్రామంలో పెదనల్లబల్లి కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను దుమ్ముగూడెం జడ్పిటిసి సభ్యులు తెల్లం సీతమ్మ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్న సందర్భంలో ఆ ఉత్సాహంలో క్రికెట్ క్రీడను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్ను నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు యువత క్రీడాకారులు ఇలాంటి టోర్నమెంట్లు రానించి తమ ప్రతిభను కనబరిచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు ఈ టోర్నమెంట్ మొదటి విజేతకు నగదు బహుమతి రూ.25,116.00 రూపాయలు భద్రాచలం నికిత హాస్పిటల్ అధినేత ప్రముఖ వైద్యులు. డ్రా. తెల్లం వెంకట్రావు రెండవ బహుమతి రు. 15,116.00 రూపాయలు భద్రాచలం ఎమ్మెల్యే శ్రీ పోదెం వీరయ్య మూడోవ బహుమతి రు.10,000.00 శ సరియం వీర్రాజు నాల్గోవ బహుమతి రు.5,000.00 బోడిక వెంకటేష్ లు అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఉత్సాహవంతులైన క్రీడాకారు తమ గ్రామాల టీమ్స్ తో పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కుంజా శ్రీను కాంగ్రెస్ నాయకులు ఉబ్బ వేణు పేసా ఉపాధ్యక్షులు మట్టా సోమయ్య ఉప సర్పంచ్ మడకం భూపతిరావు ఆదివాసి నాయకులు ఇర్ప రాజు మాజీ సర్పంచ్ కణితి సమ్మయ్య గ్రామపెద్దలు పాయం రాంబాబు మట్టా శ్రీను మట్టా రాంబాబు సరియం వీర్రాజు వాగే కృష్ణ బొడిక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వుతో నిరసన తెలిపిన ఐకెపి వివో ఏలు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 21 దుమ్ముగూడెం :**

తమ డిమాండ్ల సాధన కోసం గత ఐదు రోజులుగా తెలంగాణ ఐకేపి/విఓఏ ఉద్యోగ సంఘ%శీ%(సిఐటియూ అనుబంధం) కార్మికుల" నిరవధిక సమ్మె లో భాగంగా శుక్రవారం వివో ఏలు చెవులో పువ్వు లు పెట్టుకుని సమ్మెలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారు మండల అధ్యక్షులు గద్దల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వివోఏలు రోడ్ల మీదికి వచ్చి వంటావార్పులు చేసి ధర్నాలు రాస్తారోకోలు చేసి తెలంగాణ సాధించుకోగా సాధించిన బంగారు తెలంగాణలో తమ బతుకులు బాగుపడతాయని ఆశపడగా బంగారు తెలంగాణలో కూడా వివో ఏ లు బానిస బతుకులే బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామ స్థాయిలో 17,606మంది వీఓఏలు గ్రామ సమాఖ్య సహాయకులు గా పనచేస్తున్నారని, 20సం,, నుండిమహిళ ల అభ్యున్నతికి మహిళ స్వయ సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ,మహిళలు ఆర్దికంగా సామాజికంగా ఎదగటానికి వారికి అవగాహన కల్పిస్తూ..చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా, డ్వాక్రా మహిళ సంఘాలు నిర్వహిస్తున్న. లావాదేవీలను పుస్తక నిర్వహణ చేస్తూ, బ్యాంకులు చేయలేని పనులను ఈ విఓఏ లు విజయవంతంగా చేస్తున్నారని ఇంత చాకిరీ చేసిన గొర్రె తోక బెత్తడు. లేగా విఓఏ లకు 8ఏళ్లు నుండి రూ,,3,900/వేతనం మాత్రమే చెల్లిస్తున్నారు. అన్నారు ఐకెపి/విఓఏ లను సేర్ప్ ఉద్యోగులు గా గుర్తించాలని కనీస వేతనం 26000/ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పంతాలకు పట్టింపులకు పోకుండా వివో ఎలా న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసి సమ్మెను విరమింపజేయాలని అన్నారు. ఈ నిరవధిక సమ్మె లో వివో ఏలు లక్ష్మి, కిషన్,వెంకటేష్, శ్యామ్, రాజేశ్వరి, అరుణకుమారి, లత, కృష్ణవేణి,వెంకటనరసమ్మ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ నిరసన ర్యాలీ విజయవంతం చేయండి

**ఖమ్మం నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాజీ పీసీసీ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు**

**నగర కాంగ్రెస్ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్**

**ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఈ నెల 24న ఖమ్మం పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీ ని విజయవంతం చేయాలని పట్టణ కాంగ్రెస్ శ్రేణులకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ పిలుపునిచ్చారు. ఖమ్మం పట్టణం లోని రెడ్ హిల్స్ లోని జావేద్ స్వగృహంలో ఖమ్మం నియోజకవర్గ సన్నాహక సమావేశం శనివారం మండల,నగర,పట్టణ డివిజన్ అధ్యక్షులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ... టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు సోమవారం ఖమ్మం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్న తీరుకు నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ



ర్యాలీ కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఖమ్మం నియోజకవర్గ మండల,పట్టణంలో అన్ని డివిజన్ ల అధ్యక్షులు, మాజీ, ప్రస్తుత కార్పొరేటర్లు, అభిమానులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు అత్యధిక మంది పాల్గొని ఈ ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...నేడు ప్రభుత్వాలతో ఏ ఒక్క వర్గం వారు సుఖ పడింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతుల దగ్గర నుంచి నిరుద్యోగుల వరకూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో నష్ట పోతున్నారని అన్నారు. నిరుద్యోగ యువత మేల్కొని కేసీఆర్ నూ కూడా నిరుద్యోగి చేసేలా పోరాడాలని పిలుపునిచ్చారు. 24న నిరుద్యోగ నిరసన ర్యాలీ లో నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కు కనువిప్పు కలిగేలా చేయాలని కోరారు. పట్టణంలో ఇల్లందు క్రాస్ రోడ్ నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి ముగింపు సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారని తెలిపారు. అన్ని కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ ర్యాలి ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**కెరటం న్యూస్ ఏప్రిల్ 21 దుమ్ముగూడెం :**

భద్రాచలం ఆదివాసి గిరిజన శాసనసభ్యులు పొదెం వీరయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సభ్యుడు బొల్లి శేఖర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) డిమాండ్ చేశారు సదరు వ్యక్తి సోషల్ మీడియా వేదికగా భద్రాచలం గిరిజన ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై అసత్య ప్రచారాలు చేస్తూ గిరిజన ఎమ్మెల్యే అని కూడా చూడకుండా వాడు వీడు అని శంభోదిస్తూ నిరాదరమైన ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియా వేదికగా బహిరంగంగా ఎమ్మెల్యే ని విమర్శిస్తూ ఎమ్మెల్యే పరువుకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నాడని శేఖర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ మేరకు దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వారిలో యూత్ అధ్యక్షులు కోడి చంటి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు ఉబ్బ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే విద్యలో మూఢత్వం పెంచడమే:ఎస్ఎఫ్ఐ




**హైదరాబాద్, కెరటం న్యూస్**

సిబిఎస్ఇ పదవ తరగతి పాఠాలు నుండి డార్విన్ సిద్ధాంతం తొలగించడం అంటే విద్యలో మూఢనమ్మకాలు పెంచడం అని ఎస్ఎఫ్ఐ అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఆర్. ఎల్. మూర్తి, టి. నాగరాజు లు ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యరంగంపై ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో బిజెపి దాడి చేస్తుందని మొన్న 12 వ తరగతి పాఠాలు తొలగించిన ఎన్. సి. ఇ. ఆర్. టి. ఈ దేశంలో సైన్స్ విద్యకు,దేశ భవిష్యత్తు కు గొడలిపెట్టు అని ఎస్ఎఫ్ఐ అభిప్రాయం వ్యక్తం చేస్తోంది. దేశంలో విద్యను మూఢత్వంలోకి నెట్టి విద్యలో కషాయికరణ పెంచే ప్రయత్నం జరుగుతుంది. జాతీయోద్యమ వీరులు, హిందు ,ముస్లిం ఐక్యతను,గాంధీ హత్య లాంటి సబెక్టులు తొలగించడం, డార్విన్ సిద్ధాంతం తొలగించడం లాంటి చర్యలు వల్లన ఈ దేశ విద్యార్థులు సైన్స్ పాఠ్యాంశాలును మళ్ళీ పాత పద్ధతిలో విశ్వాసాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మళ్ళీ తప్పకుండా డార్విన్ పాఠాన్ని పునరుద్ధరణ చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. "సైన్స్, చరిత్ర లేకపోతే ఈ దేశానికి భవిష్యత్ లేదు" తొలగిస్తున్న పాఠాలు ను మళ్ళీ పునరుద్ధరణ చేయాలని కోరుతున్నాము. ఆర్ఎస్ఎస్ ఈ దేశ చరిత్రను ,పాఠ్యాంశాలు మార్చి తన భావజాలాన్ని తీసుకుని రావడాన్ని ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరుతున్నాము.

# ముస్లిం సోదరులకు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ శుభాకాంక్షలు





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో ముస్లిం సహోదరులు పవిత్ర మాసంగా జరుపుకునే 'ఈద్ ఉల్ ఫితర్' రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ సద్దాం షేక్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ స్వయంగా పార్టీ కార్యకర్త నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆహ్వానం మేరకు వారి నివాసంలో ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ హాజరై ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులకు తాతా మధుసూదన్ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. సాంప్రదాయపద్ధతిలో వారు ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని వారు స్వీకరించారు. ఈ సందర్భంగా రంజాన్ మాసంలో ఆచరించే పవిత్ర ఉపవాస ధీక్షలు, జరిపే దైవ ప్రార్థనలు, ఈసం దర్భంగా పెంపొందే క్షమాగుణం, కరుణ ప్రేమ తదితర ఆధ్యాత్మిక భావనల గురించిన అంశాలపై రంజాన్ పండుగ ప్రాశస్త్యం గురించి వారు స్మరించుకున్నారు. తనను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియచేయా డానికి వచ్చిన పలువురు నగర మత పెద్దలను పేరు పేరునా పలకరించి, అలాయ్ బలాయ్ చేసుకొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.